

పటిష్ట చర్యలు చేపట్టాలి



వైద్యుల రక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా మహిళా వైద్యుల భద్రతకు కఠినమైన చట్టాన్ని రూపొందించాలి. కోల్‌కతా అభయ కేసుల వంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి, పటిష్ట చర్యలు తీసుకోవడానికి ఉపక్రమించడం అభినందనీయం. ప్రతి ఆసుపత్రివద్ద భద్రత ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా రాత్రి డ్యూటీలు నిర్వహించే మహిళా వైద్యులకు భరోసా కల్పించాలి

– డాక్టర్ షేక్ ఎస్, వైద్యాధికారి, మార్టేరు

భయాందోళనలో వైద్య వర్గాలు..



ఆస్పత్రిలో రాత్రి సమయంలో విధుల్లో ఉండే మహిళా వైద్యులు, నర్సులు భయాందోళనతో విధులు నిర్వర్తిస్తున్నారు. వైద్యం కోసం కొందరు, తగాదాల్లో కొందరు ఆస్పత్రికి వచ్చే పరిస్థితుల్లో మద్యం మత్తులో రావడం వైద్యవర్గాలపై దాడులకు దిగుతున్నారు. నైట్ డ్యూటీ చేయాలంటే మహిళలు భయపడుతున్నారు. ఆస్పత్రిలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి వైద్య వర్గాలకు రక్షణ కల్పించాలి.

– వైవీఎస్‌టీ రాయుడు, ఏపీవీవీపీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి, తణుకు

క్లుప్తంగా

గుంపర్రులో శ్రావణ మంగళగౌరీ వ్రతం



గుంపర్రులో జరిగిన సామూహిక మంగళగౌరీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

యలమంచిలి: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా గుంపర్రు పంచాయతీ సుంకరపాలెంలో గ్రామదేవతలు గంగానమ్మ, మారమ్మ ఆలయంలో శుక్రవారం మంగళగౌరీ వ్రతం నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాంతం సుబ్రహ్మణ్యం బ్రహ్మత్వంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, పంచామృతాభిషేకం చేశారు. విశ్వ హిందూ పరిషత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోనం అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో ఈ వ్రతాల్లో అజయ్ నారాయణం, మానేపల్లి చినబాబు, వేదాంతం సుబ్రహ్మణ్యం, దివి ప్రకాష్, చెరుకూరి శేషగిరి, పంజా నాని, దివి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



నాలుగో సెమిస్టర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో చైర్మన్ నరసింహారావు

పాలకొల్లు సెంట్రల్: ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహారావు అన్నారు. శుక్రవారం విడుదలైన సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఛాంబర్ కళాశాల అధ్యాపక బృందం తమ వంతుకృషి చేస్తున్నారన్నారు. కె.యజ్ఞశ్రీ 9.8, ఆర్.బేబీ ప్రభ 9.8, టి.రూపవతి 9.8, జి.రాకేష్ కుమార్ 9.8, ఆర్.స్పందన 9.8 అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. కళాశాల సెక్రటరీ కె రామరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు తదితరులు విద్యార్థులను అభినందించారు.

బాణసంచా దుకాణాల తనిఖీ



పాలమూరులో బాణసంచా దుకాణాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవికుమార్

పెనుమంట్ర: ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో వివిధ బాణసంచా దుకాణాలను రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో సేఫ్టీపరికరాలు, స్టాక్ వివరాలను పరిశీలించారు. వెలగలేరు, మార్టేరు గ్రామాల్లో షాపులను పరిశీలించారు. ఇటీవల ఆలమూరులో అగ్ని ప్రమాదానికి గురైన లక్ష్మి బాణసంచా దుకాణాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, ఇన్‌చార్జ్ ఎస్సై గంగాధరరావు, ఏఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలకు వచ్చిన మహిళలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. శుక్రవారం స్థానిక మన్యం జగ్గమ్మ సత్రం సౌజన్యంతో మణిపాల్ హాస్పిటల్ వైద్య నిపుణుల ద్వారా క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు పట్టణ, పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు క్లబ్ అధ్యక్షులు జక్కంపూడి మధన్ తెలిపారు. వీరిలో సుమారు ఐదుగురికి క్యాన్సర్ సూచనలు ఉన్నట్లు అనుమానం కలగడంతో మరిన్ని వైద్య పరీక్షల నిమిత్తం రిపోర్టులను పైకి పంపించినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు, సెక్రటరీ వేరుకొండ దుర్గాప్రసాద్, సత్రం ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, పోకల రాము, జక్కంపూడి కుమార్, కఠారి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

పెనుగొండ: సిద్ధాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆకస్మిక పరిశీలన చేశారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి), విద్యాశాఖాధికారులతో కలసి తనిఖీ నిర్వహించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. పరిశీలనలో బొబ్బిలి శ్రీనివాస్, కడలి సత్యనారాయణ, అంజూరి త్రిమూర్తులు, తానేటి మదన్, వెన్నపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి ఉపాధి కూలీకీ వంద రోజుల పని దినాలు



పాలకొల్లు అర్బన్: లంకలకోడేరులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



కొడమంచిలి గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ సీతారామ్

కలెక్టర్ చదలవాడ నాగరాణి

పాలకొల్లు అర్బన్: పల్లె సీమలను పసిడి సీమలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన గ్రామ సభలో కలెక్టర్ నాగరాణి పాల్గొని మాట్లాడారు. ముందుగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని గ్రామ సభను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రతీ ఉపాధి కూలీకి వంద రోజుల పనిదినాలు కల్పించనున్నట్లు చెప్పారు. గ్రామంలోని పనులన్నింటినీ గుర్తించాలని కోరారు. వీటిని ప్రాధాన్యతా క్రమంలో దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఉపాధి కూలీకి 15రోజుల్లో వేతనం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ చొప్పల రజని అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆర్డీవో డా.ఎం అచ్యుత్ అంబరీష్, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, జిల్లా డ్వామా పీడీ ఎం ప్రభాకరరావు, జిల్లా పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, తహసీల్దార్ వై దుర్గాకిషోర్, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు, లేబర్ కమిషనర్ ఎ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను ప్రతితీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం మొగల్తూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా గత ఏడాది ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు పూర్తి చేసిన 36 పనుల వివరాలను, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ పడవల మేరీ, తహసీల్దార్ విద్యాపతి, ఎలక్ట్రికల్ ఏడీఈ ఓంకార్, ఎంపీడీఓ బాబ్జిరాజు, నాయకులు గుబ్బల నాగరాజు, ఎన్‌టి రామారావు, మామిడిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ఉపాధిహామీ నిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. రాజుగారితోటలో గ్రామ సర్పంచ్ మాంద్రు మరియమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ఉపాధి హామీ నిధులతో చేపట్టబోయే సిమ్మెంటు రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వీరభద్రరావు, ఏపీడీ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏడీ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

పెనుగొండ: కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలిన కొడమంచిలి సర్పంచ్, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ కోరారు. శుక్రవారం కొడమంచిలి రైతు కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేయడం కోసం కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వ కాలంలో కొడమంచిలిలో సుమారు రూ.60 కోట్లతో అభివృద్ధికి పాటుపడడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో దీనికి మించి నిదులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యల్లమెల్లి బేబీ రాజేష్, ప్రత్యేకాధికారి సతీష్, మాజీ సర్పంచ్ చిలుకూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ చిలుకూరి రామచంద్రరావు, కూటమి నాయకులు, గ్రామ కార్యదర్శి డి.నానిలు పాల్గొన్నారు.

పెనుగొండలో

రూ.2 కోట్లు 18 లక్షలతో పెనుగొండలో కోడి పందేల దిబ్బ, బీడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలకు అంచనాలు తయారు చేసినట్లు పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ శాస్త్రి తెలిపారు. శుక్రవారం పెనుగొండ పంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఈ మేరకు తీర్మానం చేశారు. వీటితో పాటు పంటబోదేల పూడిక తీత, చెరువుల పూడిక తీత వంటి పనులకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో పితాని వెంకట సురేష్, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాస దొర, పులుగోరు రవికుమార్, కాకి బాల సత్య ప్రభాకరరావు, మండ సత్యప్రసాద్, బండారు కృష్ణమూర్తి, ఎంపీటీసీ నూలి వెంకట సత్య నాగ దుర్గాబ భాను, కార్యదర్శి టి రత్నాకరరావులు పాల్గొన్నారు.

ఫెర్రీ వేలానికి ఆరు షెడ్యూళ్ల అమ్మకం

నరసాపురం రూరల్: కీలకమైన నరసాపురం – మాధవాయిపాలెం రేవు పాటను ఈనెల 28న నిర్వహించనున్నారు. సీల్డ్‌కం బహిరంగ పద్ధతిలో జరగనున్న ఈ వేలంపాటకు సంబంధించి టెండరు షెడ్యూళ్ల అమ్మకం చివరి రోజు నాటికి ఆరుగురు టెండరు షెడ్యూళ్లు కొనుగోలు చేసినట్లు ఎంపీడీఓ కె.వీరభద్రరావు శుక్రవారం తెలిపారు. ది నరసాపురం శాండ్ క్వారీ బోట్స్‌మెన్ ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ, ది లక్ష్మీపాలెం శాండ్ క్వారీ బోట్స్‌మెన్ ఫీల్డ్ లేబర్ ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ, కనకాయలంకకు చెందిన ది కనకదుర్గా శాండ్ క్వారీ బోట్స్‌మెన్ ఫీల్డ్ లేబర్ ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ, మాధవాయిపాలెంకు చెందిన అమరేశ్వర మెరైన్ ఫిషర్‌మెన్ ల్యాండ్ క్వారీ బోట్స్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ, నరసాపురానికి చెందిన భూపతి మంగయ్య నాయుడు, రౌతుల రఘుబాబు అనే ఆరుగురు టెండరు షెడ్యూళ్లు కొనుగోలు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

డయల్ యువర్ డీఎంకు మూడు ఫిర్యాదులు

నరసాపురం: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో మూడు ఫిర్యాదులు అందినట్లు నరసాపురం ఆర్టీసీ డీఎం ఎస్.సుబ్బన్నరెడ్డి చెప్పారు. మత్స్యపురి మీదుగా నడుపుతున్న బస్సులు మేదర్ల వెంతెన మీదుగా కాకుండా వేరే రూట్‌లో నడపాలని, విజయవాడకు నరసాపురం బస్టాండ్ నుంచి నేరుగా బస్సులు నడపాలని, మార్టేరు మీదుగా హైదరాబాద్‌కు బస్సు ఏర్పాటు చేయాలని కోరిటనట్టు చెప్పారు. ఈ అంశాలను పరిశీలిస్తున్నామని వివరించారు.

ఘనంగా టంగుటూరి జయంతి



గాంధీబొమ్మల సెంటర్ వద్ద టంగుటూరికి నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంఘ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: ఆంగ్లేయులకు తెలుగువాడి వాడి, వేడిని చూపించిన తెలుగుజాతి ఆదర్శప్రాయుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులని శ్రీ క్షీరారామ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సోమంచి శ్రీనివాస శాస్త్రి అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద శ్రీ క్షీరారామ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ ప్రకాశం పంతులు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు హోతా హరినారాయణ, రమణకుమార్, నిట్టల శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్, ఉపాధ్యాయులు శశికళ, చంద్రకళ, త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఆచంటలో..

పెనుగొండ: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఆచంట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిపిన పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, జెడ్పీటీసీ ఉప్పలపాటి సూర్యకుమారి సభ్యురాలు పిలుపునిచ్చారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో ఉషారాణి, కే తా మీరయ్య, మన్నే రాధిక, ఎంపీడీవో నరసింహ ప్రసాద్, మండల అధికారులు పాల్గొన్నారు.

పెనుగొండలో

పెనుగొండ పంచాయతీలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ శాస్త్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులకుగా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ శ్రీనివాస్ దొర, కార్యదర్శి రత్నాకరావు, కాకి ప్రభాకరరావు, నక్కా వేదవ్యాస శాస్త్రి, మహంతిలు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: విశాలాంధ్ర ఔనత్యం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు చిరస్మరణీయుడని నరసాపురం మండలం గొందిమూల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాజశ్రీ అన్నారు. శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సాదే సాహితీ సౌరభమ్ ఆవిష్కరణ



అమలాపురంలో డాక్టర్ బాలచందర్ కవితల సాహితీ సౌరభమ్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెనుగొండ: అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన సాహిత్య సంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన వ్యవహార భాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పెనుగొండకు చెందిన కవి అభ్యుదయ రచయిత, ఎస్వీకేపీ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బాలచందర్ సాదే సాదే సాహితీ సౌరభమ్ కవితల ఆవిష్కరణ చేశారు. ఈ మేరకు శుక్రవారం పెనుగొండలో డాక్టర్ బాలచందర్ సాదే విలేకర్లకు వివరాలను అందించారు. శాసన సభ్యుడు బత్తుల వెంకట్రావు కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కన్వీనరు కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జె.ఈశ్వరీ భూషణంచేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా సేవా పురస్కారం అందచేసి సత్కరించారు.

వైభవంగా లక్ష్మీగణపతి హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామ క్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా శుక్రవారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో జరిగిన ఈ హోమంలో 8 మంది దంపతులు పాల్గొన్నారు. హోమం అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాన్ని, ప్రసాదం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మొగల్తూరులో భారీ వర్షం



మొగల్తూరు ఉన్నత పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు



మొగల్తూరు గొల్లగూడెం రహదారిపై నిలిచిన వర్షపు నీరు

మొగల్తూరు: గత పదిరోజులుగా వేసవిని తలపించేలా ఎండలు, ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరుకు కురిసిన వర్షంలో సెదతీరారు. గత రాత్రి నుంచి సుమారు 30.6 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో గ్రామంలోని పల్లపు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారులకిరువైపులా నీరు నిలిచిపోయింది. మొగల్తూరులోని గొల్లగూడెంరోడ్డు, స్టేషన్‌కు వెళ్లే రహదారి, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు , ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో విద్యార్థులు అవస్థలుపడ్డారు.

లంకలకోడేరు పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వాసుపత్రిల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్యులు, సిబ్బంది సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, జనరల్ వార్డు, తదితర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రిలో ఓపీ, ప్రసవాలు, జ్వరాల కేసుల వివరాలను వైద్యులు కలెక్టర్‌కి వివరించారు. ఓపీ రిజిస్టర్, ఎన్సీరిజిస్టర్, టీబీ కేసుల నమోదు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జన్మించిన శిశువుకి పుట్టిన తేదీ సర్టిఫికెట్‌ను కలెక్టర్ నాగరాణి శిశువు తల్లికి అందజేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎం.అచ్యుత అంబరీష్, తహసీల్దార్ వై.దుర్గాకిషోర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.నవ్యజీవన్ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

పెనుగొండ: ఉపాధికూలీలు వేతనాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ పాదుషా డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుగొండ గ్రామ సభలో వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్మికులకు రూ.300 వేతనాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఉపాధి కూలీలు ఐక్యంగా మెరుగైన వేతనాలు సాధించుకోవాలన్నారు.

పశువుల బీమాపై దృష్టి సారించాలి



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు

యలమంచిలి: మనుషులకు జీవితబీమా, ఆరోగ్యబీమా ఎంత అవసరమో పశువులకు పశువుల బీమా కూడా అంతే అవసరమని వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖపై సమీక్ష జరుగుతున్న సమయంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశేకరరెడ్డి మాట్లాడుతూ పశువుకు రైతు రూ.400 చెల్లిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1600 చెల్లిస్తున్నాయన్నారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదవశాత్తూ పశువు మరణిస్తే రూ.30 వేలు బీమా వస్తుందన్నారు. దీనిపై వైస్ ఎంపీపీ స్పందిస్తూ ప్రజాప్రతినిధులంతా పాడి రైతులను ప్రోత్సాహించి ప్రతి పశువుకు బీమా చేయించేలా కృషి చేయాలని కోరారు. ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్ ఇందిర మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు బలవంతపు విద్య మంచిదికాదని, ఐదేళ్లలోపు పిల్లలంతా అంగన్‌వాడీకి వచ్చేలా చూడాలని ప్రజా ప్రతినిధులను కోరారు. పంచాయతీరాజ్ ఏఈ వర్ధనపు శ్యాంబాబు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో రూ.4.50 కోట్లకు పనులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామని, ఈ లోపు గ్రామాల వారీగా ఏ పనులు చేయాలో తీర్మానాలు చేయాలని సర్పంచ్‌లను కోరారు. ఈ నెల 30న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపెడ ఆధ్వర్యంలో ఆక్వా చెరువుల సాగులో యాజమాన్య పద్ధతులపై ఆక్వా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీఓ చెప్పారు. ఈ సదస్సుకు ఆక్వా రైతులంతా వచ్చేలా నాయకులు సహకారం అందించాలని ఆయన కోరారు. ఉద్యాన పంటలకు ఉపాధిహామీ పథకంలో అనేక పథకాలు ఉన్నాయని వాటిని రైతులకు వివరించాలని ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి కోరారు. అనంతరం మండలంలోని 21 గ్రామాలలో ఉపాధిహామీ పథకంలో రూ.2.25 కోట్ల అభివృద్ధి పనులకు చేసిన ప్రతిపాదనలకు సమావేశంలో సభ్యులు అమోదం తెలుపుతూ తీర్మానం చేశారు.

28న కౌన్సిల్ సమావేశం

నరసాపురం: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 28వతేదీ బుధవారం ఉదయం 11.30 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. అజెండాలోని అంశాలతో పాటుగా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తామని పేర్కొన్నారు. సభ్యులు విధిగా హాజరుకావాలని స్పష్టం చేశారు.